క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన భూక్యా చరణ్‌సింగ్‌రాథోడ్‌కు మంజూరైన రూ.2లక్షల సీఎం సహాయ నిధి చెక్కును ఆదివారం ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు అందజేశారు. అర్హులైన పేదవారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా సంపంగి గణేశ్



నియామకపత్రం అందుకుంటున్న గణేశ్

హాలియా : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) హాలియా పట్టణ అధ్యక్షుడి గా సంపంగి గణేష్ నియమితులైయ్యారు. ఆదివారం పట్టణంలో జరిగిన బీఎస్పీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదిమల్ల వెంకటేష్ నియామక పత్రాన్ని సంపంగి గణేష్‌కు అందజేశారు. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తంగేళ్ల సత్య నారాయణరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, అనుముల మండల అధ్యక్షుడు జిల్లా మధు, పెద్దవూర మండల అధ్యక్షుడు కుక్కమూడి ముత్యాలు, గ్రామ అధ్యక్షుడు ఏర్పుల నాగరాజు తదితరులు ఉన్నారు.

మే డేను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న అంజయ్య

మిర్యాలగూడ : మే డే ఉత్సవాలను బీఆర్ టీయూ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుండిగల్ అంజయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. 8గంటల పని విధానాన్ని రద్దు చేసి నల్లచట్టాలను తీసుకొచ్చి అవసరం ఉన్నంతవరకు పని చేయించుకోని దాని వరకే కూలీ ఇచ్చేటటువంటి కొత్త విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



గణేశ్ తండ్రి శంకర్‌తో మాట్లాడుతున్న రంజిత్ యాదవ్

నిడమనూరు : ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న గణేశ్‌కు చికిత్స అనంతర ఖర్చుల కోసం మండలానికి చెందిన ఎన్ఆర్ఐ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్ రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. త్రిపురారం మండలం కోమటిగూడెంకు చెందిన శంకర్ కుమారుడు గణేష్‌కు ఇటీవల నిమ్స్‌లో గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న మన్నెం రంజిత్ యాదవ్ ఆదివారం నిమ్స్‌లో గణేష్ తల్లిదండ్రులను కలిసి వారికి రూ.20వేలు అందజేశారు. ఆయన వెంట మాడుగులపల్లి బీఆఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కడయం సైదులు, ముద్ద నవీన్ ఉన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు పోరాటం

పెద్దవూర : రజకులను ఎస్సీ జాబితాలో ప్రభుత్వం చేర్చేంత వరకు పోరాటం నిర్వహిస్తామని రజక సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కొండూరు మహేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెలలో హైదరాబాద్‌లో నిర్వహించే ఆ సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రజక మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కొల్లంపల్లి వెంకట్‌రాములు, పెద్ద నర్సింహులు, నారాయణదాసు పర్వతాలు, బొడ్డు వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుర్రంపోడు : సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు



మాడుగులపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో కొనసాగింది. ఆనాటి గురువులు గోపిడి భిక్షం రెడ్డి, గోపాల్‌రావు, రాఘవరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమకు గురువులు నేర్పిన చదువు, క్రమశిక్షణలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాము జీవితంలో ఎదగడానికి వారు నేర్పిన క్రమశిక్షణ తమకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తిరుగుడు లింగారెడ్డి, కట్ట శ్రీశైలం, ఎస్. శ్రీనివాస్‌రెడ్డి, బి. వెంకన్న, నరేందర్ రావు, శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మెన్ ఝాన్సీ రాదాకృష్ణ, శ్రీదేవి, రజియా, చంద్రకళ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1995–96 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 28ఏళ్ల అనంతరం బాల్య మిత్రులంతా తాము చదువుకున్న పాఠశాలలో కలిసి నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పందిరి యాదగిరి, పిల్లల మధు, సురేందర్, శేఖర్, నాగమణి, ఇందిర, స్వప్న, సునీత, సువర్ణ, విజయలక్ష్మి, నసీమ, పరహత్ భాను, సైదిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను వీడాలి



తిరుమలగిరి : మాట్లాడుతున్న సీఐ గాంధీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామీణ ప్రాంత ప్రజలు మూఢనమ్మకాలను విడనాడాలని హాలియా సర్కిల్ సీఐ గాంధీ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని నాయకునితండాలో మూఢనమ్మకాలు, బాల్యవివహాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, సోషల్ మీడియా, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ గాంధీ మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల అకౌంట్లో ధాన్యం డబ్బులు జమ అవుతున్నాయని దీనిని ఆసరగా చేసుకొని కొంతమంది నేరగాళ్లు ఓటీపీ అడిగి డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేసుకుంటారని అలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తండాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో రోజు రోజుకు బాల్యవివాహాలు పెరిగిపోతున్నాయని బాల్యవివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని అలా చేసినట్లయితే అట్టి వారిపై చర్యలు తప్పవన్నారు. యువకులు మారకద్రవ్యాలు గంజాయికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాంటి వారికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాబు, స్థానిక సర్పంచ్ కొండా నాయక్, గ్రామస్తులు బిచ్యాలు, ముని నాయక్, హాతీరాం, దేవుజ, రతన్,శంకర్, కిచ్య, మధు, స్వామి, నాగు తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత విమర్శలు తగవు

కొండమల్లేపల్లి : దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్‌పై కాంగ్రెస్ పార్టీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎంఏ.సి రాజ్‌ఖాన్‌కు తగదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ పేర్కొన్నారు. ఆదివారం కొండమల్లేపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యేపై అసంబద్ధమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యేపై అర్థరహితమైన విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో జాన్‌తండా సర్పంచ్ రమేష్, నాయకులు తులసి రాం, గోవిందు తదితరులున్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర బాలికలకు టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ గంధం పద్మావతి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నల్లగొండ దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ద్వారా అనుముల మండలంలోని కిశోర బాలికలకు ఉచితంగా టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టైలరింగ్ కోర్సులో 25 మందికి 40 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, బ్యూటీషన్ కోర్సులో 25 మందికి 30 రోజుల పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్సులకు సంబంధించి మొత్తం 50 మంది కిశోర బాలికలకు అవకాశం ఉన్నందున ఆసక్తి గలవారు 14 ఏళ్ళ నుంచి 18 సంవత్సరాల వయస్సు నిండిన కిశోర బాలికలు అర్హులన్నారు. శిక్షణకు హాజరై కిశోర బాలికలు తమ వెంట విద్యార్హత సర్టిఫికెట్, కులధ్రువీకరణ పత్రం, ఆధార్ జీరాక్స్ కాపీలు, నాలుగు ఫోటోలతో హాజర్ కావాలన్నారు. పూర్తి వివరాల కోసం ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు కార్యాలయాన్నిసంప్రదించాలని శిక్షణ తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి



ట్యాంక్‌తండాలో జోడో యాత్ర చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన 'హాథ్‌సే హాథ్ జోడో' ఆదివారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం, కుంటకిందితండా, కొరియాతండా, మైసమ్మకుంటతండా, సీడ్ ఫార్మా తండా, ట్యాంక్‌తండా, భాగ్యతండా, రాఘవపు తండా, గోపసముద్రం తండాలో కొనసాగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో ప్రజల స్థితిగతులు అధ్వానంగా ఉండటానికి కారణంగా సీఎం కేసీఆర్ అన్నారు. గత దశాబ్దకాలంగా తాను ప్రజల కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్నానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి మిర్యాలగూడలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గాయం ఉపేందర్ రెడ్డి, అర్జున్, వెంకటేశ్వర్లు, అనిల్, ధర్మనాయక్, శంకర్‌రెడ్డి, సూర్యనాయక్, వెంకన్ననాయక్, కోటి యాదవ్, హరిబాబు, బలరాంనాయక్, శ్రీను నాయక్, మహేష్‌నాయక్, రాజాలు, భాస్కర్, హుస్సేన్, హర్యానాయక్, బాలు, రవి, బాలాజీ, చిరంజీవి, రమేష్, రాజా, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్బందులుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలి

మాడుగులపల్లి : కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణాకు లారీల కొరత, ఎగుమతులు, దిగుమతుల సమస్యలుంటే రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ నరేష్‌కుమార్ సూచించారు. మండలంలోని గంధ్రవానిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కుక్కడం గోదాముల వద్ద దిగుమతులు సకాలంలో కావడం లేదని తెలుసుకొని ఫోన్‌లో అధికారులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.



రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ నరేష్‌కుమార్

అవినీతి ఎమ్మెల్యేల చిట్టాను బయటపెట్టాలి



దామరచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మిర్యాలగూడ : దళితబంధులో అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన దగ్గర ఉందని చెప్పిన సీఎం కేసీఆర్ వెంటనే వారి పేర్లు బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ దామరచర్ల మండల అధ్యక్షుడు సందాల శంభయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యంపోగు ప్రసాద్, కొమ్ము దాసు, సదానందం, ఆకారపు గోపాల్, సందాల విజయ్, కోట రాజేష్, మేడి సందీప్ పాల్గొన్నారు.

పెద్దవూర: దళితబంధులో అవినీతి ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బయటపెట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జునమాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల ముందు పలు దినపత్రికలలో వచ్చిన ప్రతులను ప్రదర్శిస్తు నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మల్లేపల్లి నరేందర్, బీసీ నాయకుడు రమణాచారి, ఈదయ్య, జూపల్లి కోటేష్, రాజు, నవీన్, పవన్, చింటూ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : దళిత బందు పథకంలో లబ్ధిదారుల నుంచి 3లక్షల రూపాయల వరకు ఎమ్మెల్యేలు తీసుకున్నారని, సీఎం కేసీఆర్ ప్రకటించినందున ఆక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బయటపెట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు, సామాజికవేత్త, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడీ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా కార్యదర్శి ఎండీ ఫారూఖ్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ సంద్ర నాగరాజు, నూకపంగ మోహన్, కోట రాజు, ముదుపు సూరయ్య తదితరులున్నారు.

శ్రీశ్రీ రచనలు యువతకు స్ఫూర్తిదాయకం



శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హాలియా : సమ సమాజ నిర్మాణానికి, తాడిత పీడిత శ్రామిక వర్గాల చైతన్యానికి తన కలం ద్వారా అనేక అభ్యుదయ రచనలు చేసి అన్ని వార్గల ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప కవి శ్రీశ్రీ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని హాలియా మార్కెట్ మాజీ చైర్మన్ ఎక్కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు మందా సైదులురావు గౌతమ్ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో ప్రముఖ మహాకవి శ్రీనివాసరావు 113వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కవి శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఉపాధ్యాయుడు మందా సైదులురావు గౌతమ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, నాయకులు పేర్ల రాములు, పేరూరి గోస్, మక్బూల్, అనుముల అంజి, పగిడిమర్రి శ్రీనివాస్, బయ్య పరమేష్, రెడ్డిమల్ల సురేష్, జంపాల ఆనంద్, మల్లిఖార్జున్ గౌడ్, షేక్ నబీ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 2వ తేదీన (మంగళవారం) మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఖాజా అఫ్గర్‌ఆలీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికతో ఉదయం 10.0 గంటలకు హాజరు కావాలన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె




దామరచర్లలో సమ్మె చేస్తున్న జేపీఎస్‌లు

డిండి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజు ఆదివారం కూడా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్లేష్, సతీష్, ఉపేందర్, శ్రీను, వాసు, సూర్య, నవీన్, హరి, వేణు, తాహీర్, కిరణ్, అంజి, రాము, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె

మిర్యాలగూడ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె ఆదివారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు జేపీఎస్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో కోల సాయికుమార్, పున్నయ్య, నాగరాజు, శివ, నాగేశ్వర్‌రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకే తలమానికం సచివాలయం



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తిప్పన విజయసింహారెడ్డి

మిర్యాలగూడ : తెలంగాణాకు తలమానికంగా నూతన సచివాలయం ప్రారంభించడం హర్షణీయమని తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభోత్సవానికి ఆయన హాజరై సీఎం కేసీఆర్‌ను, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి తదితరులు ఉన్నారు.

క్రీడల్లో నైపుణ్యం మెరుగుపర్చుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి : గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన మండల గొర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రావుల సత్యనారాయణ రూ.25వేల విలువైన క్రికెట్ కిట్లను చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డోనితండా క్రీడాకారులకు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దస్రూనాయక్, సర్పంచులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీరాములు, నాయకులు మేకల శ్రీనివాస్‌యాదవ్, పస్నూరి యుగేందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, రావుల వెంకటయ్య, భీమ్‌సింగ్, తులసిరాం పాల్గొన్నారు.

వైభవంగా వాసవీ మాత జయంతి



మిర్యాలగూడ టౌన్: లక్ష్మీదేవి నాణేలను బహూకరిస్తున్న రజనీ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బంగారుగడ్డలో గల శ్రీవాసవీ మాత దేవాలయంలో ఆదివారం వాసవీ మాత జయంత్యుత్సవాలను వాసవీ, వనతి క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వాసవీ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాగా అమ్మవారి జయంతిలో భాగంగా లక్ష్మీదేవి 108 నాణేలాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాయపూడి భవాని, తిరునగరు పద్మావతి, లీలారాణి, పద్మ, లావణ్య, పుష్ప, నాగమణి, ఉషారాణి పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో ఆదివారం వాసవీ మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వాసవీ మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లలిత, విష్ణు సహస్రనామాలు, యజ్ఞం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె జనార్దన్, ధనలక్ష్మి, గౌరు వెంకటేశ్వర్లు, చందా ధనుంజయ్య, కామిశెట్టి పాండరయ్య, రాచమళ్ల నర్సింహా, బూరుగు కుమార్, తేరటిపల్లి బుచ్చిరాములు, విఠల్, దాచేపల్లి వెంకటేశ్వర్లు, సోమ జగన్, దొడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

డిండి : వాసవీ మాతా కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరి పద్మ, ఏటి.రాధిక, కుమారి, సంధ్య, గీత, సునీతా, శ్రీదేవి, చంద్రకళ పాల్గొన్నారు.

ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు

పెద్దవూర : తల్లిదండ్రులు, సమాజం ఆడపిల్ల లపై వివక్ష చూపకుండా మగపిల్లలతో సమానంగా చూడాలని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. ఆదివారం మండలంలోని చలకుర్తి అంగన్‌వాడీ సెక్టార్‌లోని పూలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీచర్లు యాదమ్మ, వరలక్ష్మీ, మంగమ్మ పాల్గొన్నారు.



చలకుర్తిలో మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

గుడిపల్లిని మండలంగా ప్రకటించాలి



దీక్షకు మద్దతు తెలుపుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పల్లా నర్సింహారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లిని మండలంగా ప్రకటించాలని కోరుతూ మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలకు ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్లా నర్సింహరెడ్డి మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిపల్లిని మండలం చేయాలన్న అకాంక్ష ఇక్కడి ప్రజలకుఉందన్నారు. గుడిపల్లి గ్రామానికి మండలం అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి గుడిపల్లిని మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అంజయ్యనాయక్, పల్లె నర్సింహా, కాంతయ్య, దేవేందర్‌రెడ్డి, జయరాములు, భాస్కర్‌రెడ్డి మండల సాధన కమిటీ కో కన్వీనర్ వడ్లపల్లి చంద్రారెడ్డి, ఎర్ర వెంకటేశ్వర్లు, వట్టిపు గోవర్ధన్, భూతం సైదులు, గోలి రవి, వెంకన్న, రాములు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు ముగిసిన గడువు



మీ సేవ కేంద్రం వద్ద బారులుదీరిన లబ్ధిదారులు

మిర్యాలగూడ : జీఓ నంబర్ 58, 59 రెవెన్యూ చట్టం 2014 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూములు, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, మిగులు భూముల ఆక్రమణలను చెల్లింపు పద్ధతిలో క్రమబద్ధీకరంచి హక్కులు పొందేందుకు కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం జీఓను జారీ చేసింది. దీంతో అర్హులైన లబ్ధిదారులు రూ.1200 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించారు. ఆదివారం రాత్రి 12గంటల వరకు సమయం ముగియనుండడంతో లబ్ధిదారులు మీసేవ కేంద్రాల్లో బారులు తీరారు. మిర్యాలగూడ పట్టణంలో 8 మీసేవా కేంద్రాల్లో ఇప్పటివరకు సుమారు 1500 దరఖాస్తులు నమోదు అయినట్లు తెలుస్తుంది. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందకు పైగా ఉన్న మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా రుసుము చెల్లించడం జరిగింది. ఇప్పటికే దీనిపై అవగాహన లేని చాలా మంది దరఖాస్తు చేసుకోలేకపోయారని, గడువు కూడా ముగియడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు. గడువును పెంచి అర్హులైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా 'మన్ కీ బాత్'



మిర్యాలగూడ టౌన్: మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను వింటున్న బీజేపీ నాయకులు



మాడుగులపల్లిలో..

మిర్యాలగూడ టౌన్ : ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా 'మన్ కీ బాత్' కార్యక్రమం కొనసాగుతుందని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్ కవిత అన్నారు. ఆదివారం పట్టణంలోని రామచంద్రాగూడెం శక్తి కేంద్రంలో 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఆమె నాయకులతో కలిసి విని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చలమల సీతారాంరెడ్డి, సత్యనారాయణ, రాజులతో పాటు పలువురు బిజెపి శక్తి కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం ప్రసార మాధ్యమాల ద్వారా చేసిన ప్రసంగాన్ని బీజేపీ నాయకులు, అభిమానులు ఆసక్తిగా విన్నారు. 100వ ఎపిసోడ్‌లో ప్రధాని జాతిని ఉద్దేశించి ఇచ్చిన సందేశం అద్భుతమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహ కితాబిచ్చారు. ప్రసంగం ముగిసేంత వరకు నాయకులు టీవీల ముందు అతుక్కుపోయారు.

దేవరకొండలో ఎఫ్ఎం రేడియో కేంద్రం ఏర్పాటు హర్షణీయం

దేవరకొండ : దేవరకొండ ప్రాంతంలో సమాచార మరియు ప్రసార భారతి ఆధ్వర్యంలో ఎఫ్ఎం రేడియో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని బీజేపీ నాయకులు కేతావత్ లాలునాయక్ అన్నారు. ఆదివారం ప్రధాన మంత్రి మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను స్థానిక ఎఫ్ఎం రేడియో కేంద్రంలో బీజేపీ నాయకులు హాజరై విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, భిక్షపతి, కేతావత్ లక్ష్మి, సుశీల తదితరులున్నారు.